DD9 వార్త

తెలుగు దినపత్రిక


**మంచిమాట**

మంచిమాట దానం లాంటిది,
ప్రతిఫలంగా పుణ్యాన్ని అందిస్తుంది.
చెడ్డమాట అప్పులాంటిది, ప్రతిగా
వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.

## మేడారం మహాజాతర
### - ఎందుకు జరుపుకుంటారో తెలుసా?





www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 162 | గురువారం, 29, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-


# విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

**మహారాష్ట్ర :** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిమహారాష్ట్ర రాజకీయాల్లో ఓ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంత రావు పవార్(జనవరి 28) పుణేలో చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు.కుప్పకూలిన విమానంమహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో



సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మొత్తం ఐదుగురు మృతికూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది (ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు) మరో ఇద్దరు (పైలట్, కో-పైలట్) మొత్తం ఐదుగురు ఈ చార్టర్ విమానంలో ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ (పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్) అధికారికంగా ప్రకటించింది.బలమైన నేత అజిత్ పవార్అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ- అజిత్ పవార్ వర్గం) అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు.

# గద్దెపైకి సారలమ్మ లక్షలాదిగా తరలివస్తున్న భక్తజనం

**ములుగు, జనవరి 28:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. నేటి జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు.



కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు.రేపు సమక్క రాక.అలాగే గురువారం(జనవరి 29) సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారం(జనవరి 31) సాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది.భక్తులతో మేడారం కిటకిట.మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గద్దెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు.

# సంగారెడ్డిలో కొత్త సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**సంగారెడ్డి, జనవరి 28:** సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివేక్ వెంకట స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమ స్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థను మార్చి.. భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని.. సామాన్య ప్రజలకు ఒక చుట్టం లాంటిదిగా భూ భారతిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కోట్లాది రూపాయలు ఫీజులు చెల్లించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని వివరించారు.అంతేకాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పటా న్‌చెరు ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం 3 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వా నికి అదనపు భారం పడకుండా సీఎస్?ఆర్ ఫండ్ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ పనులను రాజ్ పుష్ప సంస్థకు అప్పగించినట్లు వివరించారు. రాబోయే 6 నెలల్లో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.పెద్దపల్లిలోనూ రాజ్ పుష్ప సంస్థ.. భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ భవనాల మెయిం టెనెన్స్‌ను ఐదేళ్ల పాటు సంబంధిత సంస్థలకే అప్పగించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఏజెన్సీలను ఎంపిక చేసి ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నట్లు వెల్లడించారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫైవ్



స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. మ్యారేజ్ హాల్స్, చంటి పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా భూధార్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఒకే ప్లాట్?ఫాం ద్వారా భూమి సరిహద్దులు, వివరాలు అందుబాటులో ఉండనున్నాయని అన్నారు. నిషేధిత భూముల విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో కొత్త యాప్‌ను తీసుకువస్తున్నట్లు తెలిపారు. భూధార్ కార్డు.. భూమి సంబంధిత అన్ని సమస్యలకు సంపూర్ణ పరిష్కారం అని, దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉండవని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు నిర్మలా జగ్గారెడ్డి, ఫహీంలు పాల్గొన్నారు.

# టీఎస్ ఐసెట్
## నోటిఫికేషన్ షెడ్యూల్




**రామగిరి, జనవరి 28 :** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే 'టీఎస్ ఐసెట్-2026' షెడ్యూల్ విడుదలైంది. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో జరిగిన సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్ష బాధ్యతలను ఉన్నత విద్యా మండలి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీకి అప్పగించిం ది. టీఎస్ ఐసెట్ కన్వీనర్‌గా ఎంజీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్?మెంట్ సీనియర్ ప్రొఫెసర్, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, వివిధ యూనివర్సిటీల వీసీలు, వివిధ సెట్స్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఏపీ కేబినెట్ భేటీ
## పలు కీలక అంశాలపై సీఎం చర్చ

**అమరావతి, జనవరి 28 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఏపీ సచివాలయంలో కేబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,



సంక్షేమ పథకాల అమలుపై దిశానిర్దేశం చేయనున్నారు. వెలగపూడిలోని సచివాలయానికి 10:15లకు సీఎం రానున్నారు. ఉదయం 10:30లకు కేబినెట్ భేటీలో పాల్గొననున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీల ఖరారు, కొత్త పెట్టుబడులు, భూ కేటాయింపులపై సీఎం చర్చించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. సుమారు 35 అంశాలతో కూడిన ఈ అజెండాలో సంక్షేమం, మౌలిక సదుపాయాలు, యువతకు ప్రోత్సాహం వంటి అంశాలకు పెద్దపీట వేయనున్నారు.కేబినెట్ భేటీలో చర్చకు వచ్చే కీలక అంశాలు:ఈరోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా ఈ క్రింది అంశాలపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.బడ్జెట్ సమావేశాలు: త్వరలో జరగనున్న ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్?ను కేబినెట్ ఖరారు చేసే అవకాశం ఉంది.భూ కేటాయింపులు: రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ సంస్థలకు భూములు కేటాయించే ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.దావోస్ పర్యటన: తన దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి, పారిశ్రామికవేత్తల మధ్య కుదిరిన ఒప్పందాలపై చర్చకు అవకాశాలు ఉన్నాయి. ఏపీ పెట్టుబడుల అమలుపై మంత్రివర్గంతో సీఎం చర్చించే ఛాన్స్ ఉంది.

# అప్పుల సంఖ్య పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు



**హైదరాబాద్ :** ప్రజల గురించి పట్టించుకునే తీరిక, ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని.. అందుకే ఇచ్చిన అన్నీ హామీలను తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజకు బీఆర్?ఎస్ వెంట నిలబడతారని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్?లో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తన అనుచరులతో కలిసి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరగా, పార్టీ కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. రెండు సంవత్సరాల్లో అన్ని రంగాల్లో విఫలం అయిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడి అద్భుతమైన విజయం సాధించాలన్నారు. ఈ ఎన్నికల్లో అందరు కలిసి సమిష్టిగా ఎన్నికల్లో పోరాడాలని కేటీఆర్ కోరారు. కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాకుండా రానున్న ప్రతి ఎన్నికల్లోనూ గులాబీ జెండాకు, కారు గుర్తుకు మద్దతు ఇచ్చి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్, 12 ఏండ్లుగా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా టైంపాస్ చేస్తున్నాయని, అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. తెలివిలేని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని. అందుకే గత ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తూ పరిపాలనను వదిలిపెట్టారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి వాటి అమలును పూర్తిగా విస్మరిం చారని, ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులు, అబద్ధాలకు దిగుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# తెలంగాణలో ఓటర్ లిస్ట్ సవరణ
### - హైదరాబాద్‌లో భారీగా ఓటర్ల తొలగింపు



**హైదరాబాద్:**భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన విషయం తెలిసిందే. మొదటి దశలో భాగంగా బిహార్‌లో.. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల జాబితా సవరణ చేపట్టింది. ఆ తర్వాత రెండో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ జరిగి ంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత పాంత్రాల్లో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ విడుదల చేసింది ఎన్నికల సంఘ ం. దాని ప్రకారం ఒక్కో రాష్ట్రంలో భారీగా ఓటర్లను తొలగించింది. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 2.89 కోట్ల ఓటం ను తొలగించింది. తర్వాతి దశలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా భారీ సంఖ్యలో ఓటర్లను తొలగిస్తారనే ప్రచారం జరుగుతో ంది.హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్లుతెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో.. ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల సంఖ్య భారీగా తగ్గే అవకాశాలు ఉన్నట్లు పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల జరిగిన 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తంగా 6.5 కోట్ల ఓట్లను తొలగించారని ఉదహరిస్తున్నారు. తెలంగాణలో కూడా ఇలాగే జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. కాగా, ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వారిని.. "గైర్హాజరు, వేరే చోటుకు మారినవారు లేదా మరణించిన/ నకిలీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్/డుప్లికేట్-" అనే కేటగిరీల్లోకి విభజిస్తున్నారు. "ఆబ్సెంట్" అంటే ఆచూకీ లభించని వారు. "షిఫ్టెడ్" అంటే మరొక ప్రదేశానికి వలస వెళ్లినవారు. "డెడ్/డుప్లికేట్" అంటే చనిపోయినప్పటికీ ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు, ఒకటి కంటే ఎక్కువసార్లు జాబితాలో కనిపించే పేర్లు.కాగా, గత మూడు సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్‌లో పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదు అయింది. . ఆబ్సెంట్, షిఫ్టెట్, డెడ్ లేదా డుప్లికేట్ ఓటర్లు కూడా ఉండే అకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు. గత 14 ఏళ్లలో నగరం నుంచి చాలా మంది వేరే చోట్లకు వలస వెళ్లే అవకాశం ఉంది. లేదా విదేశాల్లో సెటిల్ అయ్యే ఛాన్స్ కూడా ఉంది. ఎస్ఐఆర్?లో వీరందరి ఓట్లు తొలగిస్తే.. మొత్తం ఓటర్లు భారీగా తగ్గిపోనున్నారని విశ్లేషకులు అంటున్నారు. కాగా, ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు అభ్యంతరం తెలపనప్పటికీ.. ప్రతిపక్ష రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, కర్ణాటక, వంటి రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో స్పీడు పెంచిన జనసేన
### - కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్ :**తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు షెడ్యూల్ ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ). బుధవారం నుంచే (జనవరి 28) నుంచి నామినేషన్లు స్వీకరిస్తోంది. దీంతో అన్ని పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ క్రమంలో జనసేన పార్టీ కూడా రంగంలోకి దిగింది. ఈ మేరకు మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరే షన్లకు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో జిల్లా, నియోజకవర్గాల స్థాయి నేతల ను సభ్యులుగా చేర్చింది.జనసేన మున్సిపల్ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ జిల్లాల వారీగా కమిటీ సభ్యుల పేర్లు..

రంగారెడ్డి - శంకర్ గౌడ్
కరీంనగర్ - సాగర్ ఆర్కే నాయుడు
మెదక్ - రాధారాం రాజలింగం
మహబూబ్‌నగర్ - ముమ్మారెడ్డి ప్రేమకుమార్
వరంగల్ - మడి రెడ్డి దామోదర్ రెడ్డి
నల్గొండ - మేకల సతీష్ రెడ్డి
ఖమ్మం - మిరియాల రామకృష్ణ
నిజామాబాద్ - మాచ సుధాకర్
ఆదిలాబాద్ - మంథని సంపత్ కుమార్

నియోజకవర్గాల వారీగా కమిటీ సభ్యుల పేర్లు..
డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు - దాసరి రవిష్‌పినపాక, యెల్లందు, భద్రాచలం - వేముల కార్తిక్

జనసేన తొలి నామినేషన్.తెలంగాణ మున్సిపల్




ఎన్నికల్లో పెద్దపల్లిలో జనసేన పార్టీ తొలి నామినేషన్ వేసింది. పెద్దపల్లి 9వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి సుమ - యాదవ్ రాజు నామినేషన్ దాఖలు చేశారు. కాగా, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకుడు, నటుడు సాగర్ ఆర్కే నాయుడు ఇటీవల ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పారు. అంతేకాకుండా పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత గుర్తింపు ఉంటుందని వెల్లడించారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్.తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. జనవరి 28 నుంచి జనవరి 30 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు.

# గుడిహత్నూర్ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్

**- 2026--27 విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం**

**డిడి 9 వార్త** గుడిహత్నూర్ మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్?లో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆరె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లతో పాటు 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 25వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 9వ తేదీన హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19వ తేదీన స్థానిక మోడల్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష సమయాలు: 6వ తరగతి: ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు7, 8, 9, 10 తరగతులు: మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకుదరఖాస్తు ఫీజు: ఎాజ అభ్యర్థులకు: రూ. 200/–దీజ, ఎాజ, ఎా, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు: రూ. 125/–విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా ఆన్?లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విమాన ప్రమాదంలో డిప్యూటీ సీఎం మృతి!

**బజార్ హత్నూర్, జనవరి, 28(డిడి9వార్త న్యూస్):-** మహారాష్ట్రలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నేత అజిత్ పవార్ (66) విమా న ప్రమాదంలో కన్నుమూ శారు. బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం లో ల్యాండింగ్ సమయం లో ఆయన ప్రయాణిస్తున్న విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు విమానం లో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయా రు. ఇందులో ఇద్దరు అజిత్ పవార్ వ్యక్తిగత సిబ్బంది కాగా, మరో ఇద్దరు పైలెట్లు ఉన్నారు. అయితే డీజీసీఏనే ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ హఠాత్ప రిణామంతో దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ముంబయి నుంచి తన సొంత నియోజకవర్గమైన



బారామతికి అజిత్ పవార్ ఈ రోజు ఉదయమే బయలుదేరారు. అక్కడ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు వరుసగా మూడు ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. అయితే విమానం బారామతి రన్?వేపై ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో.. సరిగ్గా 8.45 గంటలకు ఈ ఘోర ప్రమా దం జరిగింది. విమానం అదుపు తప్పి నేలపై కుప్ప కూలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈక్రమంలోనే విమానంలో ఉన్న వారంతా ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు సమాచారం అందిన వెంట నే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి,

# కలెక్టరేట్‌కు మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ కుమార్ రాక



**కామారెడ్డి, జనవరి 28(డిడి9 వార్త):** మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు, జాయింట్ డైరెక్టర్ (ఇండస్ట్రీ) డి. ప్రశాంత్ కుమార్ బుధవారం కలెక్టరేట్?కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ ఆయనకు పూల మొక్క అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

# జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ 2026

**- చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలి**

**- విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడానికి వేదికగా నిలుస్తుంది**





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (డిడి9 వార్త న్యూస్)** పెరణ స్పోర్ట్స్ ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ 2026 బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగాయి ఈ కార్యక్రమన్ని ప్రారంభించాటానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐ టి డి ఏ.పి ఓ యువరాజ్ మార్మాట్, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామల, అడిషనల్ కలెక్టర్ ఏ సి ఎల్ బి రాజేశ్వర్, జిల్లా గ్రంధాలయ చెర్మన్ మల్లెపూల నర్సయ్య, బోథ్ మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి తో పాటుగా జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు అతిధులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమం లో భాగంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి వెల్కం నృత్యాలను ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులు మాట్లాడుతూ పాఠశాల కల్చరల్ మీట్ అనేది విద్యార్థులలోని సృజనాత్మకతను మరియు సాంస్కృతిక విలువలను ప్రోత్సహించడానికి గొప్ప అవకాశం ఉందని క్రీడాలతో పాటుగా, నృత్యం, సంగీతం, నాటకాలు, చిత్రలేఖనం వంటి కళాఖండాలను ప్రదర్శన గొప్పదని విద్యార్థులకు ఒకరినొకరు తెలుసుకోవడానికి దొహద పడుతుందని వారి ప్రతిభను ప్రదర్శిం చడానికి వేదికగా నిలుస్తుందాని విద్యార్థులకు వారిలో ఆత్మవిశ్వా సాన్ని పెంచుతుందనీ అలాగే, జట్టుగా పనిచేయడం వల్ల ఒకరికొకరు సహకరించుకోవడం ద్వారా సామాజిక విలువలను నేర్చుకోవచ్చని అన్నారు చివరిగా, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించలని తెలిపారు విద్యార్థినిలు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని, తెలంగాణ నుండి నందిని ఇంటర్నేషనల్ లో ఆడడం గౌరవమని వారిని అభినందించారు.



# నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**




**కామారెడ్డి, జనవరి 28(డిడి9 వార్త):** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రజలను కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కామారెడ్డి మున్సిపాలిటీలోని 7, 8, 27 వార్డుల్లో సిపిఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి, అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను పట్టించుకోకుండా తమ స్వలాభాల కోసం వ్యాపారాలు, కబ్జాలు, సెటిల్మెంట్లకు పాల్పడే నాయకులకు ఓటు వేయవద్దని ప్రజలను హెచ్చరించారు. ప్రజల కోసం పోరాటం చేస్తూ తప్పుడు కేసులు ఎదుర్కొని, లాఠీచార్జీలు భరించి, జైలు పాలైనప్పటికీ మళ్లీ ప్రజల కోసం నిలబడుతున్న సిపిఎం అభ్యర్థులకే తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. సిపిఎం అభ్యర్థులను గెలిపించడం ద్వారా తమ తమ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వెంకట్ గౌడ్, మోతిరామ్ నాయక్, కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి బలరాం జాదవ్







**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (డిడి9 వార్త న్యూస్)** నేరడిగొండ మండలం వడూర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో వడూర్, తేజాపూర్, నేరేడిగొండ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు లింగన్న సహకారంతో ఏర్పాటుచేసిన మోటివేషనల్ మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఆధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులు రాబోయే బోర్డ్ పరీక్షలలో ప్రణాళిక బద్ధంగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించే విద్యార్థులకు కచ్చితంగా తన వంతు సహాయ సహకారాలు మరియు ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూమా రెడ్డి , స్పీకర్స్ గుడిసెల రమణ గౌడ్ , అల్లం సాయి , నరేష్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చలి తీవ్రత దృష్ట్యా పోతంగల్‌లో యువకులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

**- దిల్ సే బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**




**పోతంగల్, జనవరి 28(డిడి9 వార్త):** చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో దిల్ సే బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పోతంగల్ గ్రామంలోని పెట్రోల్ బంకులో పనిచేస్తున్న యువకులకు సహాయక చర్యగా 8 థర్మాస్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్, లయన్స్ సభ్యులు మైత్రి కిరణ్ పాల్గొని యువకులకు థర్మాస్ బాటిళ్లు అందజేశారు. చలికాలంలో పనిచేసే కార్మికులకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

# బోథ్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి బాలికల క్రీడా పోటీలు ప్రారంభం







**బోథ్, జనవరి : 28 ( డిడి9వార్త న్యూస్ )** ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడా ప్రాంగణం బుధవారం ఉత్సాహంతో కళకళలాడింది. జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్--2026ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల ప్రారంభ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి, ఐక్యతకు ప్రతీకగా ఆకాశంలోకి హైడ్రోజన్ బెలూన్లను ఎగురవేయడంతో క్రీడాకారిణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తితో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణం, లక్ష్య సాధనకు కష్టపడే తత్వం క్రీడల ద్వారానే అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఈ పోటీలను తమ ప్రతిభను చాటుకునే మంచి అవకాశంగా మలచుకోవాలనిఆకాంక్షించారు. సంక్షేమ పాఠశాలల విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడల్లో గెలుపోటములు సహజం అన్నారు. జిల్లా స్థాయి బాలికల ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణకు నిలువెత్తు ఉదాహరణలని అన్నారు. మైదానంలో చూపే పట్టుదల, ఆత్మవిశ్వాసం జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని, బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను అధికారులు శాలువాలతోసన్మానించారు. క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. పరుగు పందెంలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలను అందించారు. ప్రారంభోత్సవంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారిణి నందిని, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, వివిధ శాఖల అది కారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# సోర్ట్స్ కల్చరల్ మీట్ లో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

-ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలే క్రీడల్లో ఎక్కువగా రాణిస్తారు.
విద్యార్థులు క్రీడల్లో రాణించాలి-
-ఎలాంటి సహకారం కావాలన్న అందిస్తా.









**బజార్ హత్నూర్, జనవరి, 28(డిడి9వార్త న్యూస్):-** ప్రేరణ స్పోర్ట్స్ ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ 2026 బుధవారం రోజు బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభానికి ముఖ్య అతిథి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థినిలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. తెలంగాణ బిడ్డగా నందిని అంతర్జాతీయ పోటీలో పాల్గొనటం గౌరవప్రదమన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ పంద్రం సుగుణ






**బోథ్, జనవరి, 28,(డిడి9వార్త న్యూస్):--** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతిలో ఉన్న అంగన్వాడీ కేంద్రమును సర్పంచ్ పంద్రం సుగుణ, ఆ వార్డు సభ్యులతో కలిసి బుధవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో బాలలకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారంతో పాటు ఆట పాటలతో మంచి చదువు నేర్పాలని, హాజరు శాతం పెంచాలని అంగన్వాడీకార్యకర్త సుశీలకు సూచించారు. ఉప సర్పంచ్ ఆత్రం మోహన్, కార్యదర్శి మితున్, వార్డు సభ్యులు నల్లోల రేవతి, శివన్న, ఆత్రం కవిత, దేవ్రావ్, తోడషం వనిత, నీలకాంత్రావ్, తదితరులు పాల్గొన్నారు

# బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన

**జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శన**







**బాన్సువాడ, జనవరి 28(డిడి9 వార్త):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల పట్ల పూర్తి బాధ్యతతో, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం బాన్సువాడ మండలంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ విధానం, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటన తదితర అన్ని దశలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రోజువారీగా వెంటనే టి.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో నామినేషన్ పత్రాలు దాఖలు చేసేలా హెల్ప్?డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుబడి పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్ లేదా వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని, అయితే ప్రతిపాదకులు మాత్రం అదే డివిజన్ లేదా వార్డుకు చెందిన ఓటరై ఉండాలని స్పష్టం చేశారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ల జాబితాలు అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాల పరిశీలనకు అవసరమైన సిబ్బందిని నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని, ఎవరూ అపోహలకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా జరగాలి

**- ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి**



**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా అమలు కావాలని, ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని జనరల్ అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్?లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ అబ్జర్వర్?కు వివరించారు. మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సిద్ధంగా ఉందని, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగినా లేదా ఏవైనా ఫిర్యాదులు ఉన్నా ప్రజలు, అభ్యర్థులు నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం 95533 95000, ఈమెయిల్ ఎఅస్త్రుఆతీవవ్షిశితీ-స్త్రంవ్వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మైక్రో అబ్జర్వర్ సునీల్ పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

**- సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి**



**కామారెడ్డి, జనవరి 28(డిడి9 వార్త):** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు జత చేయాల్సిన ధ్రువీకరణ పత్రాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాల వివరాలను ఆయన పరిశీలించారు. రెవెన్యూ సెక్షన్లో ఏర్పాటు చేసిన మొదటి నామినేషన్ కేంద్రంలో 1 నుంచి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిల్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన రెండవ నామినేషన్ కేంద్రంలో 16 నుంచి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అకౌంట్స్ సెక్షన్లో ఏర్పాటు చేసిన మూడవ నామినేషన్ కేంద్రంలో 46 నుంచి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ గడియారాలు ఏర్పాటు చేయడంతో పాటు, పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ వివరాలను కూడా వెల్లడించారు. మున్సిపల్ వార్డు సభ్యుల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,250, ఇతర అభ్యర్థులు రూ.2,500 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# బోధన్‌లో ఎన్నికల నిఘా ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :** ఎన్నికల నియమావళి కట్టుదిట్టంగా అమలవుతున్న నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా అధికారులు తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ తరలింపును అడ్డుకోవడమే లక్ష్యంగా స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్?లు విస్తృత తనిఖీలు చేపడుతున్నాయి. బుధవారం నాందేడ్--బోధన్ ప్రధాన రహదారిపై స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ వాహన తనిఖీలు నిర్వహించింది. పట్టణ శివార్లలోని మర్రి మైసమ్మ ఆలయం సమీపంలో మొబైల్ చెక్?పోస్ట్?ను ఏర్పాటు చేసి, పొరుగు రాష్ట్రం నుంచి నాందేడ్ మీదుగా పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే లోపలికి అనుమతిస్తున్నారు. వాహనాల్లో తరలిస్తున్న నగదు వివరాలు, రవాణా పత్రాలు, సరుకు సామగ్రిని అధికారులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను పక్కకు తీసి పూర్తిస్థాయిలో తనిఖీలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నగదు లేదా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని, ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అక్రమ రవాణాపై పటిష్ట నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఈ బృందంలో ఎస్ ఎస్ టి అధికారి మధు, పోలీస్ అధికారి జగదీష్, కెమెరా మాన్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా బాన్సువాడలో భారీ ర్యాలీ






**బాన్సువాడ, జనవరి 28(డిడి9 వార్త):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం బాన్సువాడ పట్టణంలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ పాఠశాలల నుంచి ర్యాలీగా బయలుదేరి రహదారి భద్రతకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. రహదారి భద్రత ప్రాముఖ్యతపై రవాణా శాఖ అధికారులు ఉదయ్ కుమార్, మధు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవాణా అధికారి కె. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా న్యూటన్ స్కూల్?లో నిర్వహించిన రహదారి భద్రతపై ఉపన్యాస పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్న వయసులోనే విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన చూపడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్వతప్రాంతపు జీవనోపాధికి ఉపాధి హామీ పథకమే రక్ష-మన్రేగ లేకుంటే వలస జీవితాలు మొదలవుతాయి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి.





**బోత్ 28 జనవరి(డిడి9 వార్త న్యూస్):** బోథ్ మండలంలోని నాగపూర్, జైనురు పల్లె గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలతో మన్రేగా బచావో సంగ్రామ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ కొత్త చట్టంతో సాంకేతిక సమస్యలతో పాటు పనుల నిర్వహణలో అడ్డంకులు కలిగే అవకాశాలు ఉన్నాయని, సదరు కూలీకి రెండుసార్లు ఫోటో తీయడం, డిజిటల్ మాస్టర్స్ సాధారణ కూలీలకు తమ హాజరు పడ్డదో లేదో తెలిసే అవకాశం లేదని, ఐరిష్ విధానాన్ని, యుక్తదార విధానాన్ని వెనక్కు తీసుకొని పాత పద్ధతిలోనే పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, రాజకీయాల కోసం పథకాల పేరు మార్పు మంచిది కాదనీ, పాత పద్ధతిలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగపూర్ సర్పంచ్ సిడాం దేవరావు, దన్నూర్ బి గ్రామ సర్పంచ్ ఎల్మా రోహిణి వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రభా కర్, గ్రామ పటేళ్లు, యువకులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# కర్నాటి యాదగిరన్న ఆశయ సాధనే మన నినాదం



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :** ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నాయకుడు, కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో యాదగిరన్న ప్రథమ వర్ధంతి పోస్టర్లను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి. మల్లేష్ మాట్లాడుతూ.. సమాజంలో ఒక మనిషిని మరొక మనిషి దోపిడీ చేయని సమ సమాజ స్థాపన కోసం యాదగిరన్న తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. కష్టజీవుల విముక్తి కోసం తనకున్న ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం త్యజించి, తుదిశ్వాస వరకు విప్లవ సిద్ధాంతాలకే కట్టుబడి పనిచేశారని గుర్తుచేశారు. వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రీ నగర్, వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించనున్న యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభకు కార్మికులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ నాయకులు ఎండి ఇర్షాద్ పాషా, డి. నాగేశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి. సాయిబాబా, జిల్లా నాయకులు సి.హెచ్ రమేష్, జి. దేవయ్య, జి. లాలయ్య, విద్యార్థి సంఘం నాయకులు భాను, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఆరోగ్య సేవలపై సెంట్రల్ టీం సమీక్ష

**పలు పీహెచ్‌సీలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల తనిఖీ**



**కామారెడ్డి,జనవరి 28(డిడి9 వార్త):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సెంట్రల్ టీం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పర్వీన్ సుల్తానా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని వివిధ ఆరోగ్య కేంద్రాలలో అందుతున్న వైద్య సేవలపై బుధవారం సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని బిక్నూర్ డివిజన్ పరిధిలో ఉన్న బిక్నూర్ రాజీవ్ నగర్, మాచారెడ్డి పీహెచ్‌సీ, క్యాసంపల్లి, జంగంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, దొరికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, బాన్సువాడ ఏరియా హాస్పిటల్, ఎల్లారెడ్డి పీహెచ్‌సీ, ఎల్లారెడ్డి సిహెచ్‌సీ తదితర కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ కేంద్రాలలో మలేరియా, ఫైలేరియా, ఎన్‌సీడీ సేవలు, ప్రసూతి సేవలు, హెచ్ఎంఐఎస్, ల్యాబొరేటరీ సేవల నిర్వహణను పరిశీలించి, అందుతున్న సేవలపై సెంట్రల్ టీం సంతృప్తి వ్యక్తం చేసింది. కామారెడ్డి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అందుతున్న సేవలను డాక్టర్ పర్వీన్ సుల్తానా అభినందించారు. అలాగే జనవరి 27, 28 తేదీలలో సంబంధిత కేంద్రాలలో లెప్రసీ, ఓపీ సేవలు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకుని, వైద్య సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఇదే సందర్భంలో కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కూడా సందర్శించారు. రెండు రోజుల పర్యటన అనంతరం కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సెంట్రల్ టీం ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యక్ర మాల వారీగా చర్చించి, హెచ్?ఎంఐఎస్, క్లినికల్ ఎస్టాబ్లిష్మె ంట్ యాక్ట్ అమలు విధానం, నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత కార్యక్రమాల నివేదికలను డీఎంపె ాచ్ఓ ఆధ్వర్యంలో సెంట్రల్ టీంకు అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పనితీరును సెంట్రల్ టీం ప్రశంసించింది. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ విద్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏమీ, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ ప్రదీప్ కుమార్, ఏఎంఓ శ్రీనివాస్ రెడ్డి, ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మౌనిక, డెమో వేణుగోపాల్, డీపీఓ పద్మజ, డీపీఎంఓ జీవన్ చలపతి, హెచ్ఈఓ గౌస్, సూపర్వైజర్ డీడీఎం నరేష్ రెడ్డి, ఏఎం అశ్వినివైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి : సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ డివిజన్ వ్యాప్తంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. బుధవారం టౌన్-4 పోలీస్ స్టేషన్ పరిధిలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ తీరును, భద్రతా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో నిషేధిత ఉత్తర్వులు అమల్లో ఉంటాయని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేలా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్, టౌన్-4 ఎస్ హెచ్ఓ సతీష్ కుమార్, రిటర్నింగ్ అధికారి వెంకటేష్, ఏఆర్ఓ రమేష్ గౌడ్ తో పాటు ఇతర పోలీస్ పాల్గొన్నారు.

# నిమ్స్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన పోచారం శ్రీనివాసరెడ్డి

- మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచన







**బాన్సువాడ, జనవరి 28(డిడి9 వార్త):** నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య చికిత్స పొందుతున్న హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సౌమ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సౌమ్య త్వరగా సంపూర్ణంగా కోలుకుని మళ్లీ విధుల్లో చేరాలని ఆకాంక్షిస్తున్నట్లు పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, ప్రజాపాలన పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు సాగుతున్నాయని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు కాటిపల్లి నాగేష్ రెడ్డి అన్నారు. బుధవారం బోధన్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు నాగేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రుద్ర సత్యనారాయణ, రామరాజు, విద్యాసాగర్, మండవ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఉమతో పాటు పలువురు కార్యకర్తలకు ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల పాలనలో విసిగిపోయిన ప్రజలు, నేడు కాంగ్రెస్ అందిస్తున్న పారదర్శక పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి కీలక నాయకులు తరలిరావడం పార్టీ బలాన్ని చాటుతోందని, రాబోయే ఎన్నికల్లో బోధన్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను గౌరవిస్తామని, అందరూ ఐక్యంగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

- బడాపహాడ్ (పెద్దగుట్ట) పుణ్యక్షేత్ర అభివృద్ధిపై చర్చ





**బాన్సువాడ, జనవరి 28(డిడి9 వార్త):** మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అజహరుద్దీన్?ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం పరిధిలోని బడాపహాడ్ (పెద్దగుట్ట) పుణ్యక్షేత్ర అభివృద్ధి, అలాగే మైనారిటీ ప్రజల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై మంత్రి అజహరుద్దీన్?తో విస్తృతంగా చర్చించారు. దీనికి మంత్రి అజహరుద్దీన్ సానుకూలంగా స్పందిస్తూ, మున్సిపల్ ఎన్నికల అనంతరం మరోసారి సమావేశం ఏర్పాటు చేసి బడాపహాడ్ (పెద్దగుట్ట) పుణ్యక్షేత్ర అభివృద్ధి, మైనారిటీ ప్రజల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో లక్ష్మీ నరసింహ స్వామి వార్షికోత్సవం






**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :** భీంగల్ పట్టణంలోని కర్నె గల్లీలో వెలసిన కర్నె కుటుంబ పరివార ఇంటి దైవం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మందిర 3వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. కర్నె వంశీయులందరూ ఏకమై తమ ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆధ్యాత్మికతను చాటుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం బోర్ర హనుమాన్ మందిరం నుండి స్వామివారి తలంబ్రాలను డప్పు చప్పుళ్ళు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా మందిరానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భక్తుల జయజయధ్వానాలతో పట్టణ పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మందిరంలో అర్చకుల వేదమంత్రాల నడుమ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, యజ్ఞ యాగాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కర్నె వంశస్థులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా కర్నె సంఘం పరివారం ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. వంశీయులందరి సహకారంతో ఈ ఉత్సవం దిగ్విజయంగా ముగిసింది.

## సేవా దృక్పథంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు




**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :** విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని బాబానగర్ గ్రామ సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద్, వీడీసీ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. బుధవారం భీమ్‌గల్ మండలంలోని బాబానగర్ గ్రామంలో భీమ్‌గల్ నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ వెంకట కిషన్, ప్రిన్సిపాల్ సురేఖతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తమ గ్రామంలో శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామ పంచాయతీ, వీడీసీ తరఫున శిబిరానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంజీవ్ కుమార్ పర్యవేక్షణలో మొదటి రోజు వాలంటీర్లు సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. గ్రామంలోని యూపీఎస్ పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. సామాజిక బాధ్యతగా విద్యార్థులు చేసిన ఈ పనిని గ్రామస్థులు అభినందించారు. శిబిరం నిర్వహణకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో భాగంగా గ్రామంలో వివిధ అవగాహన కార్యక్రమాలు, శ్రమదానం చేపట్ట నున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వాలంటీర్లు, గ్రామస్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మ ప్రచారం కోసం యజ్ఞయాత్ర

- రామేశ్వరం నుంచి కాశ్మీర్ వరకు 7 వేల కిలోమీటర్ల ప్రయాణం
- బోధన్ చేరుకున్న సాధువుల బృందం



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
లోక కల్యాణార్థం, సనాతన ధర్మ ప్రచారం మరియు ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ చేపట్టిన యజ్ఞయాత్ర బుధవారం బోధన్ పట్టణానికి చేరుకుంది. తమిళనాడులోని రామేశ్వరం నుంచి జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ వరకు సుమారు 7 వేల కిలోమీటర్ల మేర సాగే ఈ భారీ పాదయాత్ర పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు గుండా సాగింది. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు మరియు సాధువులు మాట్లాడుతూ.. దేశంలో ఆధ్యాత్మికతను పెంపొందించడానికి, శాంతియుత వాతావరణం నెలకొనడానికి ఈ యజ్ఞయాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. మార్గమధ్యలో పట్టణ శివారులో పునఃప్రారంభించిన మారుతి మందిరం వద్ద సాధువులు కొద్దిసేపు ఆగి అల్పాహారం స్వీకరించారు. శ్రీనగర్?లో ఈ యాత్ర ముగుస్తుందని, అక్కడ విశేష యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన సాధువుల బృందాన్ని దర్శించుకునేందుకు స్థానిక భక్తులు ఆసక్తి చూపారు. లోకహితం కోసం ఇంత పెద్ద ఎత్తున యాత్ర చేపట్టడం అభినందనీయమని పట్టణ ప్రముఖులు కొనియాడారు. యాత్ర సాగుతున్న దారిపొడవునా భక్తులు సాధువులకు ఘనంగా స్వాగతం పలికారు.

# బోధన్ మండలంలో వైభవంగా సీఎం కప్ క్రీడల ప్రారంభం

**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు బోధన్ మండలంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కల్దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు కేవలం గెలుపోటముల కోసం కాకుండా, శారీరక దృఢత్వానికి మరియు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే సర్వతోముఖాభివృద్ధి చెందుతారని అన్నారు. 18 ఏళ్ల లోపు యువతీ యువకుల కోసం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్ విభాగాల్లో



మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మైదానమంతా క్రీడాకారుల కేరింతలతో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జ్యోతి, విడిసి చైర్మన్ గంగాధర్, పీడీలు సంగీతరావు, సునీత, ఉపాధ్యాయులు నగేష్, ప్రవీణ్ నారాయణ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు




పాల్గొన్నారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

# బోధన్‌లో పుర నామినేషన్ల సందడి

- రెండు కేంద్రాల్లో స్వీకరణ ప్రక్రియ ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ అంకిత్



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో బోధన్ పురపాలికలో నామినేషన్ల పర్వం బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. పట్టణంలోని 38 వార్డులకు గాను అభ్యర్థుల సౌకర్యార్థం అధికారులు రెండు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు



చేశారు. నామినేషన్ల స్వీకరణ తీరును, భద్రతా ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అభ్యర్థుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వార్డుల వారీగా కేంద్రాలను విభజించారు. జూనియర్ కళాశాలలో 1 నుంచి 25, డిగ్రీ కళాశాలలో 26 నుంచి 38వ వార్డు అభ్యర్థుల కోసం ఇక్కడ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి సాంకేతిక లోపాలు, పొరపాట్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అభ్యర్థుల సందేహాల నివృత్తికి ప్రతి కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, పారదర్శకమైన వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
- 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకే గడువు

**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ల స్వీకరణ పారదర్శకంగా సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం కంఠేశ్వర్ మున్సిపల్ జోన్ కార్యాలయం, టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆమె స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా



పాటిస్తూ నామినేషన్ల స్వీకరణను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అభ్యర్థుల వివరాలను ఎప్పటికప్పుడు టీపోల్ యాప్?లో నమోదు చేయాలని, ఏమాత్రం అలసత్వం వహించకూడదని అధికారులను హెచ్చరించారు. అభ్యర్థుల సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్క్?లు నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. నామినేషన్ల దాఖలుకు ఈనెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే సమయం ఉందని, అభ్యర్థులు నిబంధనల మేరకు దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు.

# బోధన్‌లో నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు




**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
బోధన్ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో బోధన్ పట్టణంలో నామినేషన్ల పర్వం ఉత్సాహంగా ప్రారంభమైంది. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో




నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. పోటీలో నిలిచే అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి నామినేషన్ పత్రాలను సేకరిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎస్సై భాస్కరాచారి ఆధ్వర్యంలో సిబ్బంది కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అభ్యర్థులు అధికారులకు సహకరించాలని పోలీసులు సూచించారు.

# మారుతీ మందిరంలో ద్వికోటి హనుమాన్ చాలీసా పారాయణం



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
బోధన్ పట్టణంలోని నర్సి రోడ్ ప్రధాన రహదారిపై వెలసిన శ్రీ మారుతి మందిరంలో ద్వికోటి హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం మంగళవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. సనాతన ధర్మ పరిరక్షణను కాంక్షిస్తూ, లోక కల్యాణార్థం ధర్మాచార్య బ్రహ్మశ్రీ కలవచెనుల రామచంద్రమూర్తి, జయలక్ష్మి దంపతుల మార్గదర్శకత్వంలో ఈ ఆధ్యాత్మిక క్రతువు సాగుతోంది. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పటికే మొదటి దశలో భాగంగా చేపట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణం దిగ్విజయంగా పూర్తయింది. రెండో దశలో భాగంగా ద్వికోటి (రెండు కోట్ల) పారాయణానికి మంగళవారం




శ్రీకారం చుట్టారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నాయక్ రాములు సూచనల మేరకు, ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో పారాయణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ గుండేడి శంకర్ సహకారంతో భక్తులకు అల్పాహారం, ప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మాధప్పతో పాటు పట్టణ ప్రముఖులు వినోద్ పట్వారి, భక్తులు విజయ్, గంగాధర్, నరేష్ అప్ప మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని హనుమాన్ నామస్మరణ చేశారు. మారుతి మందిరం అంతా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మారుమోగింది.

# మేడారం మహాజాతర - ఎందుకు జరుపుకుంటారో తెలుసా?



దేశంలో కుంభమేళా తర్వాత అంతటి ప్రఖ్యాతిగాంచిన జాతర మేడారం. ఐతే, ఈ మహా జాతర వెనుక మహోన్నతమైన చరిత్ర దాగి ఉంది. ప్రాణ త్యాగాలు, నెత్తుటి మరకల గాయాలు ఉన్నాయి. ఒక్కసారి ఆ చరిత్రను తెలుసుకుంటే ఎంతటివారికైనా కళ్లు చెమర్చాల్సిందే. మానవత్వం ఉన్న మనుషులే దేవుళ్లుగా మారి పూజలందుకుంటున్న కోయ వీరుల చరిత్ర అది. వీరత్వమే దైవత్వంగా మారి ఆదివాసీలకు ఆరాధ్యులయ్యారు సమ్మక్క - సారక్కలు. ఆ వీర వనితల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిరిజన మేడారం జాతర ప్రారంభం వెనుక ఓ కథ ప్రచారంలో ఉంది. కొన్ని వందల ఏళ్ల క్రితం ప్రస్తుత మేడారం ప్రాంతాన్ని మేడరాజులు పరిపాలించేవారు. వారు కాకతీయులకు సామంతులుగా ఉండేవారు. ఐతే, మేడారానికి చెందిన కొందరు కోయదొరలు గోదావరీ తీరంలోని అడవికి వేటకు వెళ్లినప్పుడు అక్కడ ఒక పాప పులులతో ఆడుకోవడం గమనించారు. ఆ పాపను తీసుకొచ్చి మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఆమెకు సమ్మక్క అని నామకరణం చేశారట. ఎప్పుడైతే ఆ పాప గ్రామంలోకి అడుగుపెట్టిందో అప్పటినుంచే అక్కడ సకల శుభాలు కలిగినట్లు చరిత్ర చెబుతోంది. తదనంతర కాలంలో సమ్మక్క, పగిడిద్ద రాజులకు వివాహం జరిగింది. ఆ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు పిల్లలు జన్మించారు. గోవిందరాజుకు సారలమ్మను ఇచ్చి పెళ్లి చేశారు.వైభవంగా జరుగుతున్న మేడారం మహాజాతర (జుుఎ)కప్పం కట్టాలని కాకతీయరాజులు ఆదేశాలు : కొంతకాలం తర్వాత మేడారం ప్రాంతంలో కరవు కాటకాలు సంభవించి కోయగూడెం వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఐతే, తిండి దొరక్క అల్లాడుతున్న గిరిపుత్రులకు 'గోరు చుట్టుపై రోకటి పోటులాగా' కప్పం కట్టాలని కాకతీయరాజులు ఆదేశాలు జారీ చేశారు. దీనిని కోయదొరలు వ్యతిరేకించారు. తననే ధిక్కరిస్తున్నారనే కోపంతో కాకతీయ సామ్రాజ్యాధినేత ప్రతాపరుద్రుడు యుద్ధం ప్రకటించాడు. కరవు కాటకాలతో అల్లాడుతుంటే కప్పమెట్లా కట్టాలంటూ మొరపెట్టుకున్నా వినకుండా గిరిపుత్రులపైకి దండెత్తి వచ్చాడు. దీంతో గిరిజన ప్రజల్ని కాపాడుకునేందుకు కోయదొరలు కదన రంగంలోకి దూకారు. సమ్మక్క- సారక్కలతో పాటు పగిడిద్దరాజు, జంపన్న, నాగులమ్మ, గోవిందరాజులు కాకతీయులతో వీరోచిత పోరాటం చేశారు. గిరిజన జాతి విముక్తి కోసం కత్తిపట్టి శత్రుమూకను చీల్చి చెండాడారని కథ ప్రాచుర్యంలో ఉంది.గిరిజనులకు-కాకతీయ సేనలకు భీకర యుద్ధం : ఐతే, కాకతీయులు-వనదేవతల మధ్య ములుగు జిల్లా లక్నవరం సరస్సు వద్ద గిరిజనులకు-కాకతీయ సేనలకు భీకర యుద్ధం జరిగింది. సంప్రదాయ ఆయుధాలతో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, జంపన్న, గోవింద రాజులు వీరోచితంగా పోరాడి నేలకొరిగారు. ఆ మరణ వార్త తట్టుకోలేక జంపన్న సంపెంగ వాగులో దూకి ప్రాణాలు వదిలారు. వీరుడి ప్రాణత్యాగానికి గుర్తుగా సంపెంగ వాగు జంపన్న వాగుగా మారింది. ఈ పరిణామాలతో రగిలిపోయిన సమ్మక్క కాకతీయులు సైనికులపై కన్నెర్ర జేసింది. కాళికాదేవిలా మారి శత్రువుల శిరస్సులు ఖండించింది. చేతికందినవారిని అందినట్లే యమపురికి పంపించింది. ఆ ధాటికి తట్టుకోలేక శత్రువులు దొంగ దెబ్బతీశారు. సమ్మక్క ఒళ్లంతా గాయాలతో రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెతుక్కుంటూ చిలుకల గుట్టకు వెళ్లిన గిరిజనులకు ఆ ప్రాంతంలో కుంకుమభరిణె రూపం కోయదొరల కంటపడినట్లు ఆదివాసీలు చెబుతారు.రెండేళ్లకోసారి జాతర : వీరోచితంగా పోరాడిన వీరవనితను వెన్నుపోటు పొడిచి గెలవడం నిజమైన విజయం కాదని ప్రతాపరుద్రుడు భావించాడు. పైగా యుద్ధరీతిని, యుద్ధ సమయంలో సైనికులు చేసిన తప్పిదాలను తెలుసుకున్నారు. కోయరాజులు కట్టాల్సిన కప్పాన్ని రద్దు చేసి, సమ్మక్క భక్తుడై కానుకలు సమర్పించారు. రెండేళ్లకోసారి జాతర నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. నాటి నుంచి ఆదివాసీల కోసం అమరులైన వనదేవతలకు రెండేళ్లకోసారి అంగరంగ వైభవంగా జాతర జరుగుతోంది.భక్తి శ్రద్ధలతో జరుపుకొనే సాంప్రదాయం : కుంకుమ భరిణెనే సమ్మక్కగా భావించి మాఘ శుద్ధ పౌర్ణమి ముందు వచ్చే బుధవారం నుంచి 4 రోజుల పాటు వనదేవతల జాతరను భక్తి శ్రద్ధలతో జరుపుకొనే సాంప్రదాయం కొనసాగుతోంది. గుడి లేకపోయినా సమ్మక్క, సారలమ్మల త్యాగాలను గుర్తించిన గూడెం ప్రజలు అమ్మవార్లను గుండెల్లో కొలువుంచి మొక్కులు చెల్లించుకుంటారు. అందుకే, పచ్చని అడవిలో జరిగే ఆ పవిత్ర జాతర జనసందోహంతో కిటకిటలాడుతుంది.

# హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా 2026 - ఆకర్షణీయంగా ప్రత్యేక డ్రోన్ షో

బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా 2026 ప్రదర్శనను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. పౌరవిమానయాన శాఖ, ఫిక్కీ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 31 వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఎయిర్? ఇండియా, హాల్, ఇండిగో సహా విమానయాన సంస్థలకు చెందిన అధునాతన విమానాలు, హెలికాప్టర్లను ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా తొలి రోజు ఎయిర్? షోతో పాటు రాత్రివేళ డ్రోన్లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. డ్రోన్ షో చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. హైదరాబాద్?లో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2026 ప్రదర్శనను ఉద్దేశించి మోదీ ప్రత్యేక వీడియో సందేశం ఇచ్చారు.
నేడు భారత్ ప్రపంచంలో విమానయాన రంగంలో 3వ అతిపెద్ద దేశమని ప్రయాణీకుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రభుత్వ దూరదృష్టి వల్ల గతేడాది వందలాది కొత్త విమానాలకు సంస్థలు ఆర్డర్ చేశాయని రాబోయే రోజుల్లో మరిన్ని చిన్న పట్టణాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మిస్తామని చెప్పారు.హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా 2026 - ఆకర్షణీయంగా ప్రత్యేక డ్రోన్ షో (జుుఎ)సులువుగా చేరుకునేలా విమానయాన రంగం : గత పదేళ్లలో ఎయిర్ పోర్టుల సంఖ్య 160కి పెరిగిందని ఉడాన్ స్కీం వల్ల ఎంతో మంది ఫ్లైట్?లలో ప్రయాణించారని మోదీ అన్నారు. 400 కంటే ఎక్కువ ఎయిర్ పోర్టులు వస్తాయని చెప్పారు. నేడు కేంద్ర ప్రభుత్వం పర్యాటక ప్రాంతాలను సులువుగా చేరుకునేలా ప్రముఖ ప్రదేశాలకు విమాన సౌకర్యం కల్పిస్తోందని ఇందుకు ఈ రంగంలో అధిక పెట్టుబడులు అవసరమని ఆయన అన్నారు. విమానయాన రంగం అభివృద్ధికి విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా విమానాలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఇప్పటికే అత్యధిక సంఖ్యలో విమాన విడి భాగాల ఉత్పత్తి కేంద్రంగా మన దేశం నిలిచిందన్నారు.రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు : ఈ సందర్భంగా 2028 కల్లా పౌరవిమానయాన రంగంలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎయిర్? అథారిటీ ఆఫ్? ఇండియా సంస్థ ప్రకటించింది. వచ్చే మూడు రోజుల్లో సంస్థల మధ్య చాలా ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని పౌరవిమానయాన శాఖ కార్యదర్శి వెల్లడించారు. వింగ్స్? ఇండియా ప్రదర్శనలో వివిధ దేశాలు, సంస్థలకు చెందిన విభిన్న రకాల విమానాలు, హెలికాప్టర్లు, పోర్టబుల్? ఫ్లయిట్లు, వాణిజ్య విమానాల విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి.ఆకట్టుకున్న డ్రోన్? షో, ఎయిర్ షో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ, సహకారాలు, ప్రోత్సాహం వల్ల తెలంగాణ ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి అన్నారు. రాబోయే మూడు రోజుల్లో సంస్థల మధ్య చాలా ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని, సెమినార్లు, చర్చల ద్వారా ఈ రంగంలో వస్తున్న మార్పులు, సాంకేతికను పరస్పరం పంచుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తొలి రోజు ఎయిర్? షోతో పాటు రాత్రివేళ డ్రోన్లతో ప్ర్యక ప్రదర్శన నిర్వహించారు.వింగ్స్ ఇండియా ప్రదర్శనకు బేగంపేట విమానాశ్రయం వేదికైంది. పలు అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. భారత్?లో విమాన ప్రయాణికుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీలను ఆకర్షించే విధంగా కేంద్ర పౌరవిమానయాన శాఖ ఆధ్వర్యంలో వింగ్స్? ఇండియా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ప్రయాణ ఒత్తిడిని తగ్గించడానికి : దేశీయంగా విమాన ప్రయాణికుల సంఖ్యలో భారతదేశం ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. వేగవంతంగా పనులు పూర్తి చేసుకునేందకు చాలా మంది ఈ మార్గాన్నే ఎంచుకుంటున్నారు. ఫలితంగా ప్రయాణ ఒత్తిడిని కూడా తగ్గించుకుంటున్నారు. దేశంలో విమానయాన రంగంలో ఉన్న అవకాశాలను ఇండియా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- 38 వార్డులకు రిటర్నింగ్ అధికారుల నియామకం**
**- పారదర్శకంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం**
**- బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ హెచ్చరిక**



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
రాబోయే మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని బోధన్ మున్సిపల్ కమిషనర్, సహాయ జిల్లా ఎన్నికల అధికారి జాదవ్ కృష్ణ ఆదేశించారు. పట్టణంలోని 38 వార్డులకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల నియామక ఉత్తర్వులను బుధవారం ఆయన విడుదల చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి 2 నుండి 3 వార్డులను ఒక క్లస్టర్?గా విభజించి, ఒక్కో క్లస్టర్?కు ఒక రిటర్నింగ్ అధికారిని, ఒక సహాయ రిటర్నింగ్ అధికారిని కేటాయించారు. మొత్తం 13 బృందాలకు వార్డుల వారీగా బాధ్యతలు అప్పగించగా, అత్యవసర సేవల కోసం మరో 4 బృందాలను రిజర్వ్?లో ఉంచారు. ఏ అధికారికి కూడా తమ సొంత వార్డులో లేదా ఓటు ఉన్న వార్డులో విధి నిర్వహణ ఉండకూడదన్న నిబంధనను కమిషనర్ ఖచ్చితంగా అమలు చేశారు. ఈ క్రమంలో 14వ వార్డులో ఓటు ఉన్న రవికుమార్ బృందాన్ని, 24వ వార్డులో ఓటు ఉన్న టి.శివ బృందాన్ని ఇతర వార్డులకు మారుస్తూ స్వేపింగ్ ఉత్తర్వులు ఇచ్చారు. విధులు కేటాయించిన అధికారులు ఈ నెల 23న శిక్షణ పూర్తి చేసుకున్నారని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వీరంతా రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు అతిక్రమించినా ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం కఠినమైన శిక్షలు మరియు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వార్డులు 1, 2, 3: వై. రత్నాకర్ (ఆర్వో), ఆర్.శివ కుమార్ (ఏఆర్వో ), వార్డులు 16, 17, 18: శ్రీనివాస్, ఎంఈఓ (ఆర్వో), పి. రాములు (ఏఆర్వో ), వార్డులు 37, 38: ఇ. సూర్య కుమార్ (ఆర్వో), కె. ప్రకాష్ (ఏఆర్వో ), రిజర్వ్ బృందాలు ఎంఈఓ నాగయ్య, అరిఫుద్దీన్, ఎల్. శంకర్, డి. నాగనాథ్ లను నియమించినట్లు వెల్లడించారు.

# క్రీడలు యువతకు ఉజ్వల భవిష్యత్తు : ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్





**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు ఒక అద్భుతమైన వేదిక అని భీమ్?గల్ ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బాబాపూర్ యూపీఎస్ పాఠశాల మైదానంలో సీఎం కప్ 2026 మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన జట్లను నియోజకవర్గ స్థాయి పోటీలకు నామినేట్ చేస్తామని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు. తొలిరోజు వాలీబాల్ మరియు ఖో-ఖో పోటీలు నిర్వహించగా, వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రేపు (గురువారం) కబడ్డీ మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి, అనంతరం విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ స్వామి, ఎంపీఓ జావీద్, సర్పంచ్?లు సమీర్, రమేష్, శేఖర్, ఉపసర్పంచ్ గోవర్ధన్, హెచ్?ఎం శేఖర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే పీడీలు మరియు పీఈటీలు భూపతి, చిన్నయ్య, మహిళా పీడీలు, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణలో నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

**- భీమ్‌గల్ మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ అంకిత్ తనిఖీ**
**- నామినేషన్ కేంద్రాల పరిశీలన**



**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా భీమ్‌గల్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఏర్పాట్లను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన ఆయన, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల అమలుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జరగాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద కనీస వసతులు కల్పించాలని, అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని అందించేలా హెల్ప్ డెస్క్?లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, ఎమ్మార్వో మహమ్మద్ షబ్బీర్ ఈ తనిఖీల్లో పాల్గొని, ఎన్నికల కోసం చేపట్టిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్?కు వివరించారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, బందోబస్తు ఏర్పాట్లు మరియు సిబ్బంది నియామకంపై వారు నివేదిక అందించారు. విధుల్లో ఉన్న ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి, ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా తోడ్పడాలని అంకిత్ కోరారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : భీమ్‌గల్ ఎస్సై తిరుపతి హెచ్చరిక



**నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో భీమ్‌గల్ పట్టణంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినట్లు భీమ్‌గల్ ఎస్సై తిరుపతి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా చూసేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు ఈ క్రింది నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సరైన రసీదులు లేదా ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదును తరలిస్తే ఎలక్షన్ కమిషన్ అధికారులు పట్టుకుని సీజ్ చేస్తారని ఎస్సై స్పష్టం చేశారు. ఎన్నికల కాలంలో మద్యం అక్రమ నిల్వలు, రవాణా మరియు విక్రయాలను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ర్యాలీలు, సభలు లేదా బైక్ ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. కుల, మత, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించినా, సోషల్ మీడియాలో అసత్య సమాచారం వ్యాప్తి చేసినా సహించేది లేదన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, శాంతియుతమైన ఓటి ంగ్ ప్రక్రియకు తోడ్పడాలని ఎస్సై తిరుపతి విజ్ఞప్తి చేశారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఉద్ఘాటించారు.

# జానకంపేటలో వైభవంగా అధ్యయనోత్సవాలు

**- మూడో రోజు ద్రావిడ ప్రబంధ పారాయణం**
**- రేపు స్వామివారికి అంకురార్పణ.. ఏర్పాట్లు పూర్తి**



**బోధన్, నిజామాబాద్, జనవరి 28(డీడీ9 న్యూస్) :**
ఎడపల్లి మండలం జానకంపేట్ శివారులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వార్షిక అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడో రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి వేదమంత్రాల సాక్షిగా ద్రావిడ ప్రబంధ పారాయణం నిర్వహించగా, భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆధ్యాత్మిక శోభతో జానకంపేట్ పరిసరాలు కోలాహలంగా మారాయి.నేడు అంకురార్పణ..ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన గురువారం సాయంత్రం ఆలయంలో కీలక ఘట్టాలు జరగనున్నాయని ఆలయ ఈఓ వేణు తెలిపారు. ఈ మేరకు ఆయన వేడుకల వివరాలను వెల్లడించారు. సాయంత్రం వేళల్లో స్థాపనము, పుణ్యాహవచనం నిర్వహణ. మాతృక పూజ, రక్షాబంధన క్రతువులు. శాస్త్రోక్తంగా అంకురార్పణం, మృచ్ఛగ్రహణ కార్యక్రమాలు. అనంతరం హారతి, భక్తులకు తీర్థప్రసాద వితరణ ఉంటుందని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ వారు క్యూలైన్లు, తాగునీరు సౌకర్యాలను కల్పించినట్లు వెల్లడించారు.